RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu

# ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

తెలంగాణ | ఎడిటర్: చెరుకు ఉపేందర్ | మంగళవారం 5 నవంబర్ 2024

సంపుటి: 2 | సంచిక: 176 | పేజీలు: 4 | వెల: రూ.5/-



## నేడే అమెరికా అధ్యక్ష ఎన్నికలు

ట్రంప్, కమలా హారిస్ మధ్య పోటాపోటీ

గెలుపోటములపై స్వల్ప తేడా అంటున్న విశ్లేషకులు

న్యూయార్క్ రాష్ట్రంలో బెంగాలీలోనూ బ్యాలెట్

2లో..

# మెట్రో విస్తరణపై ప్రభాత సూర్యుడు పత్రికకు అభినందన జల్లులు



## 24,269 కోట్లతో 76.4 కిలో మీటర్ల మెట్రో విస్తరణ





హైదరాబాద్ మెట్రో యం డి ఎన్ వి ఎస్ రెడ్డి



## ప్రభాత సూర్యుడు దినపత్రిక చీఫ్ ఎడిటర్ కస్బా శంకర్రావు మెట్రో వార్త

**హైదరాబాద్, (ప్రభాత సూర్యుడు):** గ్రేటర్ హైదరాబాద్ ప్రజల ట్రాఫిక్ సమస్యలు దూరం కావాలన్నా, పారిశ్రామిక ప్రాంతాల పరిశ్రమలలో పనిచేస్తున్న కార్మికులు షిఫ్టుల డ్యూటీల దృష్ట్యా సకాలంలో కంపెనీలకు వెళ్లాలన్నా, వృత్తి రీత్యా, ఉద్యోగ, వ్యాపారస్తులు తమ తమ కార్యాలయలకు సకాలంలో చేరాలన్నా, విద్యార్థినీ, విద్యార్థుల చదువులకు ఆటంకం కలగకుండా సకాలంలో కాలేజీలకు, స్కూల్లకు వెళ్లాలన్నా, వ్యాపారరీత్యా, ఇతర ప్రాంతాల ప్రజలు సులభంగా హైదరాబాదుకు రావాలన్నా, ప్రజలు పండించిన వ్యవసాయ ఉత్పత్తులను హైదరాబాదుకు వచ్చి వ్యాపారం చేసుకొని తిరిగి క్షేమంగా వెళ్ళాలన్నా, వృద్ధులు, అనారోగ్య బారినపడ్డ ప్రజలు, హైదరాబాద్ పెద్ద దవాఖానాల్లో చికిత్స చేసుకోవాలన్నా, గర్భిణీ మహిళలు ప్రసూతి ఆసుపత్రులకు సకాలంలో చేరాలన్న, ద్విచక్ర వాహన దారుల రోడ్డు ప్రమాదాలు నివారించాలన్నా, మొత్తంగా గ్రేటర్ హైదరాబాద్ నగర ట్రాఫిక్ సమస్యలు తీరాలన్నా, సమయము, డబ్బు ఆదా జరగాలన్నా, రవాణా చార్జీలు తక్కువ ఉండే "మెట్రో రైలే " నగర ప్రజల క్షేమాలు కోరే మెట్రో రైలే మేలని, నగరానికి "మణిహారం మన మెట్రో" " అని ప్రభాత సూర్యుడు దిన పత్రిక వరుస కథనాలతో గ్రేటర్ హైదరాబాద్ చుట్టూ మెట్రో విస్తరణ జరగాలని, ప్రజలను మేలు కొలుపుతూ "ప్రభుత్వాల దృష్టికి, మెట్రో సంస్థ యజమానుల దృష్టికి, తీసుకుని పోయి, అతి తొందరలో నగర ప్రజలకు 24 వేల 269 వేలకోట్లతో, 76.4 కిలోమీటర్ల మెట్రో విస్తరణ పనులు మొదలు కానున్నాయి. హైదరాబాద్ మహా నగరం చుట్టూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న మెట్రో ప్రాజెక్టును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రుల బృందానికి, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మంత్రుల బృందానికి ప్రభాత సూర్యుడు పత్రిక ధన్యవాదాలు తెలుపుతున్నది. మియాపూర్ నుంచి పటాన్ చెరువు వరకు 13.4 కిలోమీటర్ల మెట్రో రైల్ పొడగింపు పనులు అతి తొందరలో మొదలవుతున్నాయని సంతోషంతో తెలియజేస్తున్నాము. మెట్రో రైలును మోసుకొని వచ్చిన ప్రభాత సూర్యుడు పత్రిక" కు ప్రజల నుంచి అభినందనల జల్లులు కురుస్తున్నాయి. ప్రభాత సూర్యుడు పత్రికను అనునిత్యం చదువుతూ పత్రికను ఆదరిస్తున్న పాఠక మహాశయులకు, ప్రజలకు పత్రిక యాజమాన్యం ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ, ప్రజా సమస్యల పై ఇంకా పదును గా ప్రభాత సూర్యుడు కలానికి పని పెడుతామని పాఠకులకు ప్రభలంగా చెబుతున్నాము.

## మెట్రో రైలు విస్తరణలో ప్రభాత సూర్యుడు పత్రిక చూపిన చొరవకు ప్రత్యేక అభివందనాలు: బండి సాయన్న



తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు, గౌడ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ అధ్యక్షుడు బండి సాయన్న

గ్రేటర్ హైదరాబాద్ చుట్టూ మెట్రో విస్తరణ జరగాలని, రోడ్డు ప్రమాదాలను నివారించాలని, ట్రాఫిక్ సమస్యలను దూరం చేయాలనీ, హైదరాబాద్ మహానగరం విశ్వ నగరంగా వృద్ధి చెందాలంటే, మెట్రో రైలే ప్రముఖ పాత్ర పోషించనున్నదని, పరుస కథనాలతో పాఠకులను ప్రభావితం చేసిన ప్రభాత సూర్యుడు యాజమాన్యానికి తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు, గౌడ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ అధ్యక్షుడు బండి సాయన్న ప్రభాత సూర్యుడు తో మాట్లాడుతూ అన్నారు. ప్రభాత సూర్యుడు పత్రిక వరుస కథనాలతో ప్రభుత్వాలను మేల్కొలుపుతూ, మెట్రో యాజమాన్యానికి ఎప్పటికప్పుడు ట్రాఫిక్ ఇబ్బందులు, ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాల వార్తలను చేరవేస్తూ పరోక్షంగా ప్రభాత సూర్యుడు పత్రిక ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచి మెట్రో విస్తరణ సాధించడంలో ప్రభాత సూర్యుడు పత్రిక కీలక పాత్ర పోషించిందని అన్నారు. పత్రిక యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేస్తున్నాం అని అన్నారు.

## హైదరాబాద్ మెట్రో రైల్ విస్తరణ సాధనలో ప్రభాత సూర్యుడు పత్రిక కృషి అమోఘం: మూల దయాకర్ రెడ్డి

గ్రేటర్ హైదరాబాద్ మెట్రో రైల్ విస్తరణ లో ప్రభాత సూర్యుడు దిన పత్రిక కీలక పాత్ర పోషించిందని, వరస కథనాలతో ప్రభుత్వాలను మేల్కొల్పిందని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ట్రెజరీ ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షుడు మూల దయాకర్ రెడ్డి అన్నారు. సోమవారం ప్రభాత సూర్యుడి తో మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచి, ముఖ్యమంత్రి గా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే కొత్త ప్రభుత్వం పై ముందు కొత్త సవాల్ అంటూ, మెట్రో విస్తరణ పై దృష్టి పెట్టాలని రాసిన వరస కథనాలు తనను ఎంతోగానో, ఆకట్టుకున్నాయని అన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రేటర్ హైదరాబాద్ ప్రజలు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ సమస్యలు దూరం పోవాలంటే మెట్రో రైల్వే ప్రాజెక్టు విస్తరణ పై దృష్టి పెట్టాలని వరస కథనాలతో ప్రభాత సూర్యుడు పత్రిక ప్రభుత్వం పై పరోక్షంగా బాధ్యతలు పెట్టినట్టు అయిందని అన్నారు. ఏది ఏమైన ప్రపంచ దేశాలను ఆకట్టుకోబోతున్న మన హైదరాబాద్ మెట్రో మనకు గొప్ప మణిహారమని అన్నారు. ఈ విషయంలో ట్రెజరీ రాష్ట్ర అధ్యక్షుడిగా ప్రభాత సూర్యుడు పత్రిక యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు, అభినందనలు తెలుపుతున్నాను అని అన్నారు. పత్రికలు రేటింగ్ కోసం కాకుండా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పై వారి కలాన్ని, గలాన్ని, ఉపయోగించాలని ఘాటుగా స్పందించారు. మెట్రో రైల్ విస్తరణ సాధనలో ప్రభాత సూర్యుడు పత్రిక పోషించిన పాత్రను స్వాగతిస్తున్నానని, ఆశీర్వదిస్తున్నానని, పత్రికల కలం గళం గా ప్రజలకు వినిపించాలనీ ప్రభాత సూర్యుడి యాజమాన్యానికి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నాను అని అన్నారు.



మూల దయాకర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రెజరీ ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షుడు

# గ్రేటర్ హైదరాబాద్ మెట్రో రైలు విస్తరణలో ప్రభాత సూర్యుడు పత్రిక కీలక పాత్ర

### తెలంగాణ హైకోర్టు న్యాయవాదులు

హైదరాబాద్ మెట్రో రైల్వే ప్రాజెక్టు విస్తరణ లో ప్రభాత సూర్యుడు పత్రిక కీలక పాత్ర పోషించడం ఆహ్వానించదగ్గ పరిణామమని తెలంగాణ హైకోర్టు న్యాయవాదుల ప్రతినిధి మామిళ్ళ కిషన్ అన్నారు. సోమవారం ప్రభాత సూర్యుడు తో మాట్లాడుతూ ప్రభాత సూర్యుడు పత్రిక వరుస పబ్లిష్ అయిన కథనాలను క్షుణ్ణంగా చూశానని అన్నారు. ప్రపంచంలోనే గుర్తింపు తెచ్చుకుంటున్న మన హైదరాబాద్ నగరానికి మెట్రో ప్రాముఖ్యత ఎంతో ఉన్నదని అన్నారు. ప్రతిరోజు ట్రాఫిక్ సమస్యలు ఎదుర్కుంటూ భయం భయంగా గమ్యస్థానాలకు చేరుకుంటున్న సగటు హైదరాబాద్ నగర వాసుల కష్టాలు వర్ణాతీతం అని అన్నారు. ప్రభాత సూర్యుడు దినపత్రి యాజమాన్యం ఈ సమస్య పై ప్రత్యేక దృష్టి పెట్టి మెట్రో రైల్ విస్తరణ ప్రాముఖ్యతను తెలియజేస్తూ పత్రికా పరంగా వరస కథనాలను రాస్తూ ప్రభుత్వాలను మేలుకునే దిశగా ప్రయత్నం చేయడం ప్రభాత సూర్యుడు పత్రిక కే దక్కిందని అన్నారు. ఇటువంటి ప్రజా సమస్యలపై అన్ని పత్రికలు దృష్టి పెట్టాలని అన్నారు. రేటింగ్ కోసము పాకులాడక ప్రజల దయ నందిన సమస్యల పై పత్రికలు దృష్టి పెట్టాలని హైకోర్టు న్యాయవాది మామిళ్ళ కిషన్ అన్నారు. తెలంగాణ హైకోర్టు న్యాయవాదుల బృందం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కారు తో పాటు, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ లను మనసారా అభినందించారు. ఈ విషయంలో మనస్ఫూర్తిగా అభినందిస్తున్నామని అన్నారు. అలాగే కేంద్ర ప్రధానమంత్రి నరేంద్రమోడీ మంత్రుల బృందాన్ని సైతం అభినందిస్తున్నామని అన్నారు. మెట్రో రైల్వే ప్రాజెక్ట్ కేంద్ర, రాష్ట్ర ఉమ్మడి సంయుక్త ప్రాజెక్టు అని అన్నారు. సమస్యను అర్థం చేసుకొని కేంద్ర ప్రభుత్వం తమ వాటా నిధులను తెలంగాణ ప్రభుత్వానికి విడుదల చేసి మెట్రో రైల్వే పనులు మొదలు పెట్టాలని కోరారు. ఒకవైపు ప్రభుత్వాలతో, రెండో వైపు మెట్రో రైల్వే యాజమాన్యంతో హైదరాబాద్ ట్రాఫిక్ సమస్యలను ఎత్తి చూపుతూ ప్రభాత సూర్యుడు పత్రిక వరస కథనాలతో ముందుకు వెళ్లడం హర్షించదగ్గ విషయమని అన్నారు. ఈ విషయంలో ప్రభాత సూర్యుడు పత్రిక యాజమాన్యాని కి తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయవాదులుగా ప్రత్యేక అభివందనాలు తెలియజేస్తున్నామని అన్నారు.

హైదరాబాద్ మెట్రో రైల్ విస్తరణ లో ప్రభాత సూర్యుడు పత్రిక కీలక పాత్ర ఉందంటూ వెలుగెత్తిన హైకోర్టు న్యాయవాదులు చిత్రంలో న్యాయవాది మామిళ్ళ కిషన్



RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com



# నేడు నగరానికి రాహుల్

## 400 మంది ప్రతినిధులతో ఇంటరాక్షన్.. కులగణనపై చర్చించే ఛాన్స్

హైదరాబాద్, (ప్రభాత సూర్యుడు): ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ మంగళవారం హైదరాబాద్ రానున్నారు. బోయిన్ పల్లిలోని గాంధీ ఐడియాలజీ సెంటర్ లో మేధావులతో జరిగే సమావేశంలో పాల్గొంటారు. దాదాపు 400 మంది వివిధ వర్గాల వారితో ఇంటరాక్ట్ అవుతారు. దేశంలోనే మొట్టమొదటి సారిగా తెలంగాణలో కులగణన ఈ నెల 6 నుంచి ప్రారంభమవుతున్న నేపథ్యంలో వివిధ వర్గాలతో ఇంటరాక్ట్ అయ్యేందుకు రాహుల్ వస్తున్నారు. కులగణన వాస్తవ పరిస్థితులపై మేధావులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంఘాల నేతలతో భేటీ అవుతారు. ట్రాన్స్ జెండర్లు, మహిళలతోనూ ముచ్చటిస్తారు. కులగణన ఎలా చేయాలనే అంశాలపై వారితో చర్చిస్తారు. సాయంత్రం 4.45 గంటలకు ఆయన ప్రత్యేక విమానంలో బేగంపేట ఎయిర్ పోర్టుకు చేరుకుటారు. అక్కడి నుంచి సాయంత్రం 5 గంటలకు బోయిన్ పల్లి బయల్దేరుతారు. 5.20 గంటలకు అక్కడికి చేరుకొని 5.30 గంటల నుంచి 6.30 వరకు ష్ట్రంలో అమలు చేయనున్న కుల గణనపై వివిధ వర్గాల, వివిధ రంగాల వారి నుంచి సలహాలు, సూచనలు స్వీకరిస్తారు. 7.10 లకు బేగంపేటకు చేరుకొని ఢిల్లీ బయల్దేరి వెళ్తారు.

# గత పదేళ్లుగా విద్యారంగం నిర్లక్ష్యం



## గాడిన పెట్టేలా చర్యలు తీసుకుంటున్నాం
## విద్యార్థులతో సిఎం రేవంత్ ఇష్టాగోష్టి

హైదరాబాద్, (ప్రభాత సూర్యుడు): గత పదేళ్లలో రాష్ట్రంలో విద్యా వ్యవస్థ నిర్లక్ష్యానికి గురైందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. అందుకే విప్లవాత్మక నిర్ణయాలతో ముందుకు వెళుతున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకొస్తుందని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలకు, కళాశాలలకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేసి యువతకు నైపుణ్య శిక్షణ ఇస్తున్నామని అన్నారు. ఐటీఐలను ఏటీసీలుగా మారుస్తున్నామన్నారు. విద్యార్థులతో సీఎం ఇష్టాగోష్టిగా మాట్లాడారు. త్వరలో స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేయబోతున్నాం. యువజన సంఘాలు బడి బయట ఉన్న విద్యార్థులను బడిలో చేర్పించేలా చొరవ చూపాలి. స్కూల్స్, కాలేజీల్లో డ్రాప్ అవుట్స్ సంఖ్య తగ్గాలి. ఇది యువతపై ఉన్న అతి పెద్ద బాధ్యత. యువతరం విద్యను నిర్లక్ష్యం చేయొద్దు. గంజాయి, డ్రగ్స్ లాంటివి పెను ప్రమాదకరం. అలాంటి వ్యసనాల బారిన పడొద్దు. విద్యార్థులు, నిరుద్యోగులు పోటీ పరీక్షలకు సన్నద్ధం కావాలి. కొన్ని రాజకీయ పార్టీలు రెచ్చగొట్టే విధంగా చేసే ప్రకటనలు నమ్మొద్దు. విద్యార్థులకు చదువు, సామాజిక స్పృహ రెండూ ముఖ్యమే. చదువుకున్న వారు ప్రయోజకులు అవుతారు. సామాజిక స్పృహతో సమాజానికి సేవచేసే వారు సమాజంలో హీరోలు అవుతారు. పాఠశాలల్లో విద్యతో పాటు సామాజిక అవగాహన కల్పించేలా ఉపాధ్యాయులు గ్రూప్ డిస్కషన్స్ ఏర్పాటు చేయాలి. ఉన్నత చదువులు చదవాలి.. తెలంగాణ పునర్నిర్మాణంలో మీరంతా భాగస్వాములు కావాలని రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు.

# ఇచ్చిన హామీలపై సమాధానం చెప్పండి

## హింసించే పులకేశిలా రేవంత్ ప్రభుత్వం
## రాహుల్ రాకతో కెటిఆర్ బహిరంగం లేఖ



హైదరాబాద్, (ప్రభాత సూర్యుడు): సీఎం రేవంత్ హింసించే రాజు పులకేశిలా తయారైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు విమర్శించారు. ఇచ్చిన ఒక్క హామీని సైతం నిలబెట్టకోకుండా ప్రజలను మోసం చేశారని.. సీఎం రేవంత్‌రెడ్డి ప్రజలను హింసించే పులకేసి మాదిరిగా హింసిస్తుంటే.. ఏం తెలియనట్లుగా నటిస్తూ ఢిల్లీలో గప్‌చుప్ అయిపోయారని విమర్శించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తెలంగాణ పర్యటన నేపథ్యంలో ఆయనకు కేటీఆర్ సోమవారం బహిరంగ లేఖ రాశారు. అధికారం కోసం అడ్డగోలు హామీలిచ్చి, సబ్బండ వర్గాలకు చేసిన మోసం, అభివృద్ధి తెలంగాణను అవినీతి తెలంగాణగా మార్చినందుకు కాంగ్రెస్ పార్టీ తరపున యావత్ తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని రాహుల్ గాంధీని కేటీఆర్ డిమాండ్ చేశారు. పదేళ్లలో ఘనంగా అభివృద్ధి చెందిన తెలంగాణకు విచ్చేస్తున్న రాహుల్ గాంధీకి.. పచ్చగా ఉన్న తెలంగాణ మీ ఏడాది పాలనలోనే ఏ విధంగా వందేళ్ల విధ్వంసానికి గురైందో మీ రాక సందర్భంగా ఒక్కసారి మీకు గుర్తు చేయదలచుకున్నా నన్నారు. ఎన్నికలకు ముందు తెలంగాణలో ఏ పిల్లాడికి కూడా కష్టమొచ్చిన సరే ఇలా పిలుస్తే అలా వస్తానని చెప్పి.. తీరా గద్దెనెక్కిన తర్వాత మా ప్రజల గొంతును తడిగుడ్డతో కోశారని ధ్వజమెత్తారు. రైతులు, నిరుద్యోగులు, విద్యార్థులు, పోలీసులు, ప్రభుత్వ ఉద్యోగులు, ఆటోడ్రైవర్లు, చేనేత కార్మికులు, మూసీ, హైడ్రా బాధితులు ఇలా ఒక్కరంటే సమాజంలో అన్ని వర్గాలను నయనంచనకు గురి చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారంలో వచ్చిన మరుసటి రోజు నుంచే మీ నయవంచన స్వరూపం ఎలా ఉంటుందో ప్రజలకు రుచి చూపించారని కేటీఆర్ ధ్వజమెత్తారు. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అంటూ ఊదరగొట్టి మూడు వందల రోజులు దాటినా సరే వాటిని అమలు చేయటం చేతకాక చేతులెత్తేశారని ఆరోపించారు. కాంగ్రెస్ కబంధ హస్తల్లో చిక్కుకొని తెలంగాణ రాష్ట్రం ఇప్పుడు విలవిలలాడుతోందని.. అభయహస్తమని నమ్మబలికి భస్మాసుర హస్తంతో తెలంగాణ ప్రజలను నిండా ముంచారని.. అన్నారు. ఆరు గ్యారంటీలు, అభయ హస్తం అంటూ ఇక్కడి ప్రజలను మోసం చేసేందుకు ముందుగా ఢిల్లీ నుంచి వచ్చి నాంది పలకింది రాహుల్ గాంధీయేనని.. యథా రాజా తథా ప్రజా.. అన్న తరహాలోనే మీ బాటలోనే తెలంగాణ నాయకులు నడుస్తున్నారని విమర్శించారు. ఆరు గ్యారంటీల అమలు బాధ్యత నాది అని చెప్పారని.. అధికారంలోకి వచ్చిన తర్వాత ఇటువైపు తొంగి కూడా చూడలేదని విమర్శించారు. మూడు వందల రోజులైనా ఒక పరిమిత ఉచిత బస్ మినహా ఒక్క గ్యారంటీని అమలు చేయలేని అసమర్థత అని.. రైతులకు రుణమాఫీ అని చెప్పి సగం మందికి కూడా రుణాలు మాఫీ చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.మూసీ, హైడ్రా పేరుతో పేద, మధ్య తరగతి ప్రజల పొట్ట కొడుతున్నాడు. హైడ్రా, మూసీ పేరు చెబితినే ప్రజలు హడలిపోయే పరిస్థితి తీసుకొచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు గూడు కట్టిస్తామంటూ నమ్మబలికి వాళ్ల గూడును చెదరగొట్టిన గొప్ప పాలన మీ ప్రభుత్వానిది. అశోక్‌నగర్‌లో నిరుద్యోగుల దగ్గరకు వెళ్లేందుకు రాహుల్ గాంధీకి దమ్ముందా ? సవాల్ విసిరారు. ఆందోళన చేస్తున్న విద్యార్థులు, రక్షణ కల్పిస్తున్న పోలీసులు, మూసీ, హైడ్రా బాధితులను, ఆత్మహత్య చేసుకున్న చేనేత కార్మికులు, ఆటో డ్రైవర్లు.. అసలు తెలంగాణ ప్రజల ముందుకు వచ్చేందుకు రాహుల్ గాంధీకి దమ్ముందా? అని ప్రశ్నించారు.

# ప్రజలపై భారం పడకుండా ఆదాయం పెంపు



## డిప్యూటి సిఎం మల్లు భట్టి ఆదేశం

హైదరాబాద్, (ప్రభాత సూర్యుడు): ప్రజలపై భారం పడకుండా ఆదాయం పెంచే మార్గాలపై దృష్టి సారించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో జరిగిన రిసోర్స్ మొబిలైజేషన్ కేబినెట్ సబ్ కమిటీ సమావేశమైంది. సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లుతో పాటు మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు హాజరయ్యారు. జాయింట్ వెంచర్స్‌లో విలువైన ఆస్తులు ఉన్నాయి.. ప్రైవేట్ వ్యక్తులు కోర్టుకు వెళ్లి వివాదాలు సృష్టిస్తున్నారన్నారు. ఈ అంశంపై నలుగురు ఉన్నతాధికారులతో కమిటీ ఏర్పాటు చేసి సమస్య పరిష్కరించాలని ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. స్పెషల్ చీఫ్ సెక్రటరీ కె. రామకృష్ణారావు అధ్యక్షతన మున్సిపల్, హౌసింగ్, లా సెక్రెటరీలతో కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కమిటీ సమావేశమై వారంలోగా సమస్యకు పరిష్కారం అయ్యేలా ప్రణాళికలు రూపొందించాలని భట్టి విక్రమార్క ఆదేశించారు. రాజీవ్ స్వగృహ ఆధ్వర్యంలో పెండింగ్‌లో ఉన్న ఎ÷-లాట్ల స్థితిగతులను సబ్ కమిటీ సమీక్షించింది. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో 5 ఎకరాల విస్తీర్ణంలో చిన్న, మధ్య తరహా పరిశ్రమల ఏర్పాటుకు ఇండస్ట్రియల్ పార్కు నిర్మించాలని పరిశ్రమల శాఖ అధికారులు కసరత్తు చేస్తున్నారు.



# సాఫీగా ధాన్యం కొనుగోళ్లు

## అధికారులను ఆదేశించిన సిఎం రేవంత్

హైదరాబాద్, (ప్రభాత సూర్యుడు): రాష్ట్ర వ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్ల పక్రియ సాఫీగా జరిగేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పథకాలు, ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలను సమర్థంగా అమలు చేసేందుకు ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఉమ్మడి జిల్లాకో ఐఏఎస్ను ప్రత్యేక అధికారిగా నియమించింది. రైతులకు ఇబ్బంది తలెత్తకుండా అన్ని జిల్లాల్లో కొనుగోళ్లు చేపట్టాలని, ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. కొనుగోళ్లు జరుగుతున్న తీరును పరిశీలించి, ఏమైనా సమస్యలుంటే అక్కడికక్కడే పరిష్కరించాలని సూచించారు. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ప్రత్యేక అధికారులకు బాధ్యతలు అప్పగించారు. ఆదిలాబాద్, నిర్మల్, కుమ్రంభీం అసిఫాబాద్, మంచిర్యాల జిల్లాలకు కృష్ణ ఆదిత్యకు బాధ్యతలు అప్పగించారు. కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్లా జిల్లాలకు ఆర్వీ కర్ణన్, నల్గొండ, యాదాద్రి భువనగిరి, సూర్యాపేటకు అనితా రామచంద్రన్, నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలకు డా. ఏ.శరత్, రంగారెడ్డి, వికారాబాద్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలకు డి.దివ్య, మహబూబ్‌నగర్, నారాయణపేట, వనపర్తి, జోగులాంబ గద్వాల్ మరియు నాగర్‌కర్నూల్ జిల్లాలకు రవి, వరంగల్, హనుమకొండ, జనగాం, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్ జిల్లాలకు టి.వినయ కృష్ణ రెడ్డి, మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాలకు హరిచందన దాసరి, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు కె.సురేంద్ర మోహన్ నియమితులయ్యారు.





# తెలంగాణలో బిసి కమిషన్ ఏర్పాటు

## మాజీ ఐఎఎస్ చైర్మన్‌గా ఉత్తర్వులు
## నెలరోజుల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశం

హైదరాబాద్, (ప్రభాత సూర్యుడు): స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల ఖరారుకు తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేసింది. రిటైర్డ్ ఐఏఎస్ బూసాని వెంకటేశ్వర రావును ప్రభుత్వం ప్రత్యేక కమిషన్‌కు చైర్మన్‌గా నియమించింది. సెక్రటరీగా ఐఎఫ్ఎస్ అధికారి బి.సైదులును నియమించింది. హైకోర్టు ఆదేశాలతో ప్రభుత్వం ఈ కమిషన్ ను ఏర్పాటు చేసింది. రిజర్వేషన్లపై అధ్యయనం చేసి నెల రోజుల లోపు నివేదిక ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశించింది. హైకోర్టు ఇచ్చిన తీర్పును పరిగణనలోకి తీసుకొని ముందుకు వెళ్లాలని ఇప్పటికే సీఎం రేవంత్ స్పష్టం చేశారు. ఇదే అంశంపై ఆదివారం మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, శ్రీధర్ బాబు, దామోదర రాజనర్సింహ, పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్, ఉన్నతాధికారులతో జూబ్లీహిల్స్‌లో తన నివాసంలో సీఎం రేవంత్ రెడ్డి సమాలోచనలు జరిపారు. కులగణన, స్థానిక సంస్థల రిజర్వేషన్ల విషయంలో ఇటీవల హైకోర్టు లేవనెత్తిన అంశాలను సమీక్షించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 340, సుప్రీంకోర్టు తీర్పుల ప్రకారం రాజకీయాల్లో బీసీ రిజర్వేషన్ల కల్పన కోసం బీసీల జనాభా లెక్కలు తీసేందుకు ప్రత్యేక కమిషన్ ఉండాలని హైకోర్టు స్పష్టం చేసింది. రాష్ట్రంలో ఈ నెల 6 నుంచి సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, కుల సర్వే ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో బీసీ రిజర్వేషన్లకు సంబంధించి భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఉండేందుకు, న్యాయపరమైన చిక్కులు తలెత్తకుండా ఉండేందుకు కోర్టు తీర్పులను తప్పకుండా అనుసరించాలని సీఎం రేవంత్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. హైదరాబాద్: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల ఖరారు కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక డెడికేటెడ్ కమిషన్‌ను ఏర్పాటు చేసింది. ఈ కమిషన్‌కు విశ్రాంత ఐఏఎస్ అధికారి బూసాని వెంకటేశ్వరరావు చైర్మన్‌గా వ్యవహరించనున్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. నెల రోజుల్లోగా దీనిపై నివేదిక అందించాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. హైకోర్టు ఆదేశాల మేరకే కమిషన్ ఏర్పాటు చేస్తున్నట్లు ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది.

RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com



# సర్పంచుల ముందస్తు అరెస్ట్

**చిలుకూరు-ప్రభాత సూర్యుడు** సర్పంచ్‌లను పోరుబాట కార్యక్రమానికి వెళ్లకుండా చిలుకూరు మండల పరిధిలోని పలు గ్రామాల తాజా మాజీ సర్పంచ్లను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. పోలీసులు ఎంత మంది నాయకులను అక్రమంగా అరెస్టులు చేసిన పోరుబాట కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని అన్నారు. అరెస్ట్ అయిన వారిలో అరెస్టు తమ్మన బోయిన శంకర్, పులగం రవీందర్, బానోతు నందలాల్, మామిడి చిన రాములు, మేనేపల్లి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాలకు సొంత భవనాలు

### కేంద్రాలకు ఉచిత విద్యుత్ అందిస్తాం
### అంగన్వాడి టీచర్లు, హెల్పర్లతో మంత్రి సీతక్క భేటీ
### అంగన్వాడి సిబ్బంది చీరల ఎంపికపై చర్చ



**హైదరాబాద్, (ప్రభాత సూర్యుడు):** అద్దె భవనాల్లో కొనసాగుతున్న అంగన్వాడి కేంద్రాలకు భవనాలు నిర్మిస్తామని, అంగన్వాడి కేంద్రాలకు ఉచిత విద్యుత్ అందిస్తామని మంత్రి సీతక్క అన్నారు. మహిళలు స్వేచ్ఛగా పనులకు వెళ్లిందుకే క్రష్ లు సహాయపడతాయని, క్రష్ లతో మహిళలకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. క్రష్ లతో అంగన్వాడి సిబ్బందికి ఇబ్బందులు లేవని, అంగన్వాడీలకు అనుబంధం గా క్రష్‌లను కొనసాగిస్తామని ఆమె తెలిపారు. అంగన్వాడి సిబ్బంది అంతా చిత్తశుద్ధితో పనిచేయం డన్నారు. సచివాలయంలో అంగన్వాడి టీచర్లు, హెల్పర్లతో మహిళా శిశు సంక్షేమ మంత్రి సీతక్క భేటీ అయ్యారు. అంగన్వాడి సిబ్బందికి ఇచ్చే చీరల ఎంపిక కోసం అంగన్వాడి టీచర్లు, హెల్పర్ల అభిప్రాయాలను మంత్రి సీతక్క తెలుసుకుంటున్నారు. గతంతో పోలిస్తే నాణ్యమైన చీరలు ఇవ్వాలని మంత్రికి అంగన్వాడి టీచర్లు విజ్ఞప్తి చేశారు. ఈ క్రమంలోనే.. పలు రకాల డిజైన్ చీరలను చూయించి నచ్చిన చీరను ఎంపిక చేసుకోవాలని అంగన్వాడి టీచర్లను సీతక్క కోరారు. డిజైన్, రంగుల్లో మార్పులు చేయాలని అంగన్వాడి టీచర్లు, హెల్పర్లు సూచించినట్లు తెలుస్తోంది. వారి సూచనలకు అనుగుణంగా మార్పులు చేసి త్వరలో చీరలు పంపిణీ చేస్తామని సీతక్క చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. అమ్మలాగా చిన్నారుల భవిష్యత్తును తీర్చి దిద్దుతున్న అంగన్వాడి టీచర్లకు ధన్యవాదాలు తెలిపారు. మీ అభిప్రాయాలను తెలుసుకున్న తర్వాతే చీరలు ఇవ్వాలని నిర్ణయించామని, మంచి నాణ్యమైన చీరలు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారన్నారు.ఆర్థిక సమస్యలతో కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయని, అయినప్పటికీ అంగన్వాడి సమస్యలన్నిటికీ పరిష్కారం చూపిస్తామన్నారు. రిటర్మెంట్ బెనిఫిట్స్ సాంకేతిక సమస్యలు ఆలస్యం అవుతుందని, ఈరోజు ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్కతో చర్చించామన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ పట్ల ప్రభుత్వం సానుకూలంగా ఉందని ఆమె వెల్లడించారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ పది రోజుల్లో జీవో వస్తుందని, అంగన్వాడి సమస్యలను ప్రయారిటీ గా పరిష్కరిస్తున్నామన్నారు. మంత్రి హామీతో క్రష్ లను స్వాగతిస్తున్నామని అంగన్వాడీ టీచర్లు వెల్లడించారు.



# దశలవారీగా కాలనీల అభివృద్ధి

### కౌన్సిలర్ సిద్దెంకి కృష్ణారెడ్డి

**అబ్దుల్లాపూర్ మెట్ - ప్రభాత సూర్యుడు** మున్సిపాలిటీ పరిధిలోని 24వ వార్డులోని కాలనీలన్నింటిని దశలవారీగా అభివృద్ధి చేస్తామని కౌన్సిలర్ సిద్దెంకి కృష్ణారెడ్డి అన్నారు. పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ పరిధిలోని 24 వ వార్డు లక్ష్మారెడ్డి పాలెంలో 20 లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్డు పనులకు సోమవారం శంకుస్థాపన చేసి ప్రారంభించారు. కాలనీలన్నింటిలో మౌలిక సదుపాయాలను ఉంచెలంచలుగా అందుబాటులోకి తీసుకొస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు చల్లూరి మురళీధర్ రెడ్డి, దండెం కృష్ణారెడ్డి, పసుల రాజేందర్, డిఈఈలు శివానందం, సుమంత్ కుమార్, నాయకులు వడ్డేపల్లి విజేందర్ రెడ్డి, మల్లికార్జున రావు, పాలడుగు నాగార్జున, కాంట్రాక్టర్ కే పృద్వి మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

# నేడే అమెరికా అధ్యక్ష ఎన్నికలు

### ట్రంప్, కమలా హారిస్ మధ్య పోటాపోటీ
### గెలుపోటములపై స్వల్ప తేడా అంటున్న విశ్లేషకులు
### న్యూయార్క్ రాష్ట్రంలో బెంగాలీలోనూ బ్యాలెట్




**న్యూయార్క్, (ప్రభాత సూర్యుడు):** ఇప్పుడు అందరి దృష్టి అమెరికా అధ్యక్ష ఎన్నికలపైనే ఉంది. నవంబర్ 5న అంటే మంగళవారమే ఓటింగ్ జరుగగనుంది. అధ్యక్ష ఎన్నికలు తుది దశకు చేరుకోగానే ఇప్పుడు అందరి దృష్టి స్వింగ్ స్టేట్స్ పైనే ఉన్నాయి. అమెరికా ఎన్నికల ఫలితాలను మూడు రకాల రాష్ట్రాలు నిర్ణయిస్తాయి. వీటిని రెడ్, బ్లూ, స్వింగ్ స్టేట్స్ అంటారు. 1980 నుంచి రిపబ్లికన్స్ విజయం సాధిస్తున్న వాటిని రెడ్ స్టేట్స్ అంటారు. అలాగే 1992 నుంచి డెమోక్రాట్లకు అనుకూలంగా ఉన్న రాష్ట్రాలను బ్లూ స్టేట్స్ అంటారు. ఇక స్వింగ్ స్టేట్స్ లో రెండు పార్టీల మధ్య గెలుపోటమలు దోబూచులాడుతాయని భావిస్తారు. ఈసారి ఎవరు గెలిచినా స్వల్ప మెజారిటీతోనే గెలువనున్నారు. ఎందుకంటే పోటీ చాలా తీవ్రంగా ఉన్నది. రాయిటర్స్, ఐపిఎస్ఓఎస్ పోల్ గత వారం అక్టోబర్ 29న ప్రచురించిన దాని ప్రకారం కమలా హారిస్ కే ఆధిక్యత ఉంది. సింగిల్ పర్సంటేజ్ ఆధిక్యతతో డెమోక్రట్లు ఉన్నారు. డెమోక్రాట్లు 44 శాతం, రిపబ్లికన్లు 43 శాతం మేరకు ఓట్లు పొందనున్నారని అంచనా. ఓ సర్వే ప్రకారం స్వింగ్ స్టేట్స్ అరిజోనా, జార్జియా, మిచిగాన్, నెవడా, నార్త్ కరోలినా, పెన్సిల్వేనియా, విస్కాన్సిన్ లలో రిపబ్లికన్ నామినికే మొగ్గు ఉంది. అమెరికాలో ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త నేట్ సిల్వర్ తాజాగా తన అంచనాలను వెల్లడిరచారు. ట్రంప్%-%హారిస్‌ల మధ్య హెూరాహెూరీ పోరు తప్పదన్నారు. అయితే కొంచెం మొగ్గు మాత్రం రిపబ్లికన్ల వైపే ఉందని చెప్పారు. ఈమేరకు న్యూయార్క్ పోస్టు కథనం ప్రచురించింది. సిల్వర్ మోడల్ అంచనాల ప్రకారం ట్రంప్‌నకు ఎలక్టోరల్ కాలేజ్‌లో 51.5 శాతం ఓట్లు లభించే అవకాశం ఉన్నట్లు వెల్లడిరచారు. హారిస్ వైపు 48.1శాతం మంది మొగ్గు చూపుతున్నారన్నారు. ఈసందర్భంగా నేట్ సిల్వర్ మాట్లాడుతూ.. న్యూయార్క్ టైమ్స్ స్వింగ్ స్టేట్స్ పోల్స్ హారిస్‌కు సానుకూలంగా ఉన్నా.. అద్భుతంగా మాత్రం లేవు. అలానే మార్నింగ్ కన్‌స్టలెంట్‌వి ట్రంప్‌నకు మంచిగానే ఉన్నా.. అమోఘంగా లేవు. ఇది పూర్తిగా హెూరాహెూరీ పోరే అని విశ్లేషించారు. రిపబ్లికన్లకు పట్టున్న అయోవాలో ట్రంప్ వెనుకంజలో ఉన్నారంటూ సె÷%-%జలెర్ సర్వే శనివారం ప్రకటించడాన్ని నేట్ సిల్వర్ ప్రస్తావించారు. ఆ ఒక్క రాష్ట్రంతో అధ్యక్ష పదవి వచ్చే అవకాశం లేదన్నారు. ఆదివారం ఉదయం వరకు సిల్వర్ తాను చేపట్టిన నేషనల్ పోలింగ్ యావరేజ్‌ను విడుదల చేశారు. దీనిలో దేశవ్యాప్తంగా చూసుకొంటే హారిస్‌కు 48.5శాతం ఓట్లు రాగా.. ట్రంప్‌నకు 47.6శాతం ఓట్లు లభించాయి. కానీ, స్వింగ్‌స్టేట్స్ అయిన నార్త్ కరోలినా, పెన్సిల్వేనియా, నెవడా, జార్జియా, అరిజోనాల్లో ట్రంప్ స్వల్ప ఆధిక్యంలో ఉన్నట్లు పేర్కొన్నారు. హారిస్‌కు మిషిగన్, విస్కాన్సిన్‌లో ఆధిక్యం చూపుతు న్నట్లు పేర్కొన్నారు. ఇకపోతే అమెరికా అధ్యక్ష ఎన్నికలను ప్రపంచ దేశాలు ఆసక్తిగా గమనిస్తున్నాయి. ఇప్పటికే ముందస్తు ఓటింగ్ మొదలుకాగా.. నవంబర్ 5న పోలింగ్ జరగనుంది. ఓటర్లకు సౌలభ్యంగా ఉండేందుకు ఆయా రాష్ట్రాలు వివిధ భాషల్లో బ్యాలెట్‌లను అందుబాటులో ఉంచుతున్నాయి. ఈ క్రమంలో న్యూయార్క్ రాష్ట్రం ఇంగ్లిష్‌కు అదనంగా మరో ఐదు భాషల్లో వీటిని ముద్రించగా.. అందులో భారతీయ భాష 'బెంగాలీ' ఉండటం విశేషం. ఎన్నికల పక్రియలో ఇంగ్లిష్ కాకుండా మరో నాలుగు భాషలకు చోటు కల్పించారు. చైనీస్, స్పానిష్, కొరియన్, బెంగాలీ భాషల్లో బ్యాలెట్ అందుబాటులో ఉందని న్యూయార్క్ రాష్ట్ర ఎన్నికల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మైఖేల్ జే రియాన్ పేర్కొన్నారు. ఇక్కడ స్థిరపడిన వారికి ఇంగ్లిష్ తెలిసినప్పటికీ మాతృ భాషలో అందుబాటులో ఉండటం ఆయా ప్రాంతాల వారికి సంతోషకర అంశమన్నారు. అయితే, భారత్‌లో అనేక భాషలున్నప్పటికీ గతంలో కోర్టులో వేసిన ఓ దావా వల్ల ఎన్నికల పక్రియలో బెంగాలీకి చోటు లభించింది. ఎన్నికల నిర్వహణలో అనేక దేశాలు ఏకీకృత వ్యవస్థను అనుసరిస్తున్నప్పటికీ అమెరికా మాత్రం ఇందుకు భిన్నం. ప్రచార చట్టాలను ఫెడరల్ ఎలక్షన్ కమిషన్ పర్యవేక్షిస్తుండగా.. ఎన్నికల పక్రియను మాత్రం ఆయా రాష్ట్రాలు చూసుకుంటాయి. బ్యాలెట్ పేపర్ల ముద్రణ, పోలింగ్ సమయం, కౌంటింగ్ పక్రియకు ఆయా రాష్ట్రాలు ప్రత్యేక నిబంధనలను పాటిస్తాయి.



# రంగనాథ్‌తో ప్రొఫెసర్ పురుషోత్తం రెడ్డి భేటీ

### హైడ్రా పనితీరు అభినందనీయం అని ప్రశంసలు
### చెరువుల పరిరక్షణ చర్యలపై చర్చలు

**హైదరాబాద్, (ప్రభాత సూర్యుడు):** గొలుసుకట్టు చెరువులు, కాలువల పరిరక్షణపై హైడ్రా కమిషనర్ రంగనాథ్‌తో పర్యావరణవేత్త పురుషోత్తమ్ రెడ్డి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా హైడ్రా చొరవను పురుషోత్తం రెడ్డి అభినందించారు. పీసీబీ, జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, ఇరిగేషన్, రెవెన్యూ శాఖల సహకారంతో హైడ్రా లక్ష్యాలు చేరుకోవడం సులభమని పురుషోత్తం రెడ్డి అభిప్రాయపడ్డారు. చెరువుల పరిరక్షణ, పునరుద్ధరణకు తీసుకుంటున్న చర్యల గురించి హైడ్రా కమిషనర్ రంగనాథ్ వివరించారు. చెరువుల పరిరక్షణెళి కాదు.. కాలుష్య కారణాల పైనా దృష్టి పెట్టాలన్న పురుషోత్తమ్ రెడ్డి సూచించారు. వర్షపు నీటి పరిరక్షణ, నీటితో నిండిన చెరువులు, భూగర్భ జలాలు, భూమి పొడిగా మారకుండా.. భూమి కాలుష్యమయం అవకుండా హైడ్రా కాపాడాలని ప్రొఫెసర్ సూచించారు. జహీరాబాద్ దగ్గరలోని కొహిర్ మండలం గొట్టిగారిపల్లెలో చెరువులను పరిరక్షించుకునే విధానం బాగా జరిగిందని, ఎలాంటి నీటి వనరులు లేని గ్రామంలో ఇప్పుడు మూడు పంటలు పండిస్తున్నారని, చెరువుల పరిరక్షణ తీరును పరిశీలించాలని పురుషోత్తమ్ రెడ్డి సూచించారు.

# ఆగని విద్యార్థుల ఆత్మహత్యలు

### తాజాగా మరో విద్యార్థి సూసైడ్

**జైపూర్ (ప్రభాత సూర్యుడు):** ఉన్నత చదువులు, ఉద్యోగాల కోచింగ్‌కు ప్రసిద్ధిగాంచిన రాజస్థాన్‌లో విద్యార్థుల వరుస ఆత్మహత్యలు కొనసాగుతున్నాయి. ఒత్తిడి కారణంగా ఇప్పటికే పలువురు విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్న విషయం తెలిసిందే. తాజాగా మరో విద్యార్థి తనువు చాలించాడు. బీహార్‌కు చెందిన 16 ఏళ్ల విద్యార్థి జేఈఈ పరీక్షకు సన్నద్ధమవుతున్నాడు. ఏడాది కాలంగా తన తల్లితోపాటు కోటాలోని తలవండి ప్రాంతంలో ఇల్లు అద్దెకు తీసుకుని నివసిస్తున్నాడు. అయితే, ఆదివారం రాత్రి డిన్నర్ చేసిన తర్వాత తన గదిలోకి వెళ్లి ఆత్మహత్యకు పాల్పడినట్లు కోట డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ యోగేష్ శర్మ తెలిపారు. విద్యార్థిది ఆత్మహత్యా..? లేక సహజ మరణమా..? అనేది ఇంకా నిర్ధారించలేదు. అతడి గదిలో ఎలాంటి సూసైడ్ నోట్ లభించలేదని.. శవపరీక్ష తర్వాతే విద్యార్థి మరణానికి గల కారణాలు తెలుస్తాయని ఆయన తెలిపారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు. కాగా, తాజా ఘటనతో కలిసి ఈ ఏడాది కోటాలో విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడటం ఇది 16వ ఘటన కావడం గమనార్హం. గతేడాది ఏకంగా 30 మంది దాకా విద్యార్థులు సూసైడ్ చేసుకున్నారు.

# పేరువంచ మరియు ముగ్గు వెంకటా పురం గ్రామలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన ఉపాధ్యక్షులు పామర్తి కృష్ణా



**కల్లూరు -ప్రభాత సూర్యడు** కోర్లగూడెం సంఘం పరిధిలో పేరువంచ, ముగ్గువెంకట పురం గ్రామంలో ది.ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం వారి ఆధ్వర్యంలో సన్న రకం వరి మరియు దొడ్డు రకం ధాన్యం కొనుగోలు కేంద్రం ను ప్రారంభించిన కోర్లగూడెం కమిటీ ఉపాధ్యక్షులు పామర్తి కృష్ణ (సిద్ధు ), అంకిరెడ్డి నాగిరెడ్డి, జోనబోయినా గోపాల్ రావు, గుమ్మా వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కిసర మోహన్ రెడ్డి, కిసర శ్రీనివాసరెడ్డి, కోర్ల గూడెం సొసైటీ సి ఈ ఓ కృష్ణరావు అధ్యక్షులు గా పేరువంచ లో ధన్యము కొనుగోలు కేంద్రం ప్రారంభించినారు .తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు రేవంత్ రెడ్డి రైతు పండించిన సన్న రకం వరి ధాన్యం క్వింటాకు 500 రూపాయలు బోనస్ అందిస్తున్నట్లు రైతులు కు తెలియజేసారు..ఈ కార్యక్రమంలో కోర్లగూడెం సొసైటీ సిబ్బంది మరియు పేరువంచ, ముగ్గు వెంకటా పురం రైతు లుగ్రామస్తులు పాల్గొన్నారు.

RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com



## నాగుల చవితి సందర్భంగా పెదశేష వాహన సేవ

నాగుల చవితి పర్వదినం సందర్భంగా తిరుమలలో నవంబరు 5వ తేదీ మంగలవారం పెద్దశేష వాహనంపై శ్రీవారు ఊరేగనున్నారు. రాత్రి 7 నుండి 9 గంటలవరకు శ్రీ మలయప్పస్వామివారు ఉభయ దేవేరులతో కలిసి దర్శనమివ్వనున్నారు. సర్పరాజైన ఆదిశేషువు జగన్నాథునికి నివాస భూమిగా, తల్పంగా, సింహాసనంగా స్వామివారికి విశేష సేవలందించినట్లు పురాణాలు చెబుతున్నాయి. శ్రీ వేంకటేశ్వరస్వామి సహస్రనామాలతో శేషసాయి, శేషస్తుత్యం, శేషాద్రి నిలయం అంటూ నిత్య పూజలు అందుకుంటున్నారు. అటు రామావతారంలో లక్ష్మణుడిగా, కృష్ణావతారంలో బలరామునిగా స్వామివారికి అత్యంత సన్నిహితునిగా వ్యవహరించే ఆదిశేషువు శ్రీ వైకుంఠంలోని నిత్యసూరులలో ఆద్యుడు. ఈ విధంగా స్వామివారు, దాసభక్తికి మారురూపంగా నిలిచే తన ప్రియ భక్తుడైన శ్రీ ఆదిశేషుడిపై ఉభయదేవేరులతో కూడి తిరువీధులలో విహరిస్తూ భక్తులకు అభయమివ్వడమే కాకుండా శరణాగతి ప్రపత్తిని కూడా సాక్షాత్కరింపచేస్తాడు. అందుకే బ్రహ్మోత్సవ వాహన సేవలలో కూడా తొలి ప్రాధాన్యత ఆదిశేషునికే ఆ భగవంతుడు ప్రసాదించాడు.

## సమగ్ర కుటుంబ సర్వేకు రంగం సిద్ధం

### సాయంత్రం వేళ టీచర్లకు బాధ్యతలు

తెలంగాణలో సమగ్ర కుటుంబ సర్వేకు రంగం సిద్ధమయ్యింది. రోజూ ట్వీట్ల మీద ట్వీట్లు వదులుతున్న బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ గతంలో చేపట్టిన సర్వేకు సంధించి ట్వీట్ను వదలడంలేదు. ప్రభుత్వం కూడా అది ఏమయ్యిందో చెప్పడం లేదు. మొత్తంగా కాంగ్రెస్ అనుకున్న విధంగా బిసి గణనతో పాటు కుటుంబ సర్వే గణన నవంబర్ 6 నుంచి తెలంగాణ వ్యాప్తంగా మొదలుకానుంది. అయితే ఈ సమగ్ర కుటుంబ సర్వే ఎవరు చేస్తారు, ఎలా చేస్తారు అనే దానిపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టతను ఇచ్చింది. స్కూలు టైమింగ్స్ పూర్తయ్యాక ఉపాధ్యాయులు రోజుకు 5 నుంచి 7 ఇళ్లల్లో సమగ్ర సర్వే చేపడాతరని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క తెలిపారు. ప్రతి ఇంటి నుంచి వివరాలు సేకరించడం పై జిల్లాల కలెక్టర్లు, మంత్రులతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఇప్పటికే దిశా నిర్దేశం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కులగణనను సమర్థవంతంగా నిర్వహించాలని భావిస్తోంది. దేశానికి ఆదర్శంగా తమసర్వే ఉంటుందని ప్రకటించారు. ఇప్పటికే పలుమార్లు మంత్రులు, ఉన్నతాధికారు లతో భట్టి విక్రమార్క సమీక్షలు నిర్వహించారు. సమగ్ర ఇంటింటి సర్వే పై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వరుస రివ్యూలు చేసారు. కులగణన కోసం స్కూల్ టైమింగ్ ముగిసిన తరువాత ఉపాధ్యాయుల సేవలను వినియోగించుకోవాలని కలెక్టర్లను భట్టి విక్రమార్క ఆదేశించారు. పాఠశాల సమయం ముగిసిన తరువాత ఒక్కో ఉపాధ్యాయుడు రోజుకు 5 నుంచి 7 ఇళ్లలో వివరాలను సేకరించేలా ప్లాన్ చేయాలని సూచించారు. వారి విధులకు భంగం వాటిల్లకుండా, పిల్లలపై ప్రభావం పడకుండా ఈ నిర్ణయం తీసుకున్నారు. సమగ్ర సర్వేలో పాల్గొనే ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్లకు తగిన వేతనం ఇస్తామన్నారు. వారు ప్రజల ఇంటికి వెళ్లి అడగాల్సిన 50 ప్రశ్నలపై అవగాహన కల్పించాలని సూచించారు. ముఖ్యంగా సూపర్ వైజర్లతో రివ్యూ మీటింగ్ నిర్వహించి తగిన సూచనలు చేయాలన్నారు. ఇవన్నీ ప్రాతిపదికన నవంబర్ 6 నుంచి తెలంగాణ వ్యాప్తంగా సమగ్ర కుటుంబ సర్వే మొదలవుతుంది. గతంలో కేసీఆర్ హయాంలో తెలంగాణలో సమగ్ర కుటుంబసర్వే నిర్వహించారు. తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీ, కామారెడ్డిలో ఇచ్చిన డిక్లరేషన్ ప్రకారం ఇంటింటి సర్వే చేపడుతోందని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. ఒక్కో ఇంటికి వెళ్లి దాదాపు 50 ప్రశ్నలు అడిగి పూర్తి వివరాలు సేకరిస్తారు. దీన్ని సమగ్ర, సామాజిక, ఆర్థిక సర్వేగా పేర్కొంటున్నారు. క్షేత్రస్థాయిలో రెండు నుంచి మూడు వారాల్లో సర్వే పూర్తి చేస్తారు. ఆ వివరాలు వారం నుంచి పది రోజుల్లో కంప్యూటరీకరణ చేయనున్నారు.

# నేతిబీర చందంగా టిటిడి పాలకమండలి

క్విడ్ప్రోకో...ఈ పదం వైఎస్ హయాంలో జగన్ గురించి బాగా ప్రాచర్యం పొందింది. నీకు మేలు చేసినందుకు...నాకు ఆర్థికంగా మేలు చేయడం అన్న పరిభాషలో వాడారు. తండ్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అధికారం అడ్డం పెట్టుకుని వైఎస్ జగన్ కంపెనీలకు మేళ్లు చేస్తే...అందుకు ప్రతిఫలంగా ఆదాయం పొందారని జగన్పై ఆరోపణలు ఉన్నాయి. జగన్ పాలనా కాలంలో కూడా ఇదే వ్యాప్తి చెందింది. చివరకు ఓట్లను రాబట్టు కోవడం కోసం బటన్ నొక్కి..డబ్బుల పందేరం చేశారు. అయితే ప్రజలు ఈ తాయిలాలకు లొంగలేదు. ఇక్కడ క్విడ్ప్రోకో పనిచేయలేదు. దీంతో మరోమారు జగన్కు అధికారం దక్కలేదు. స్థూలంగా ఇదీ జగన్ క్విడ్ప్రోకో.. వ్యవహారం. ఇప్పుడు అచ్చం అలాంటి వ్యవహారమే టిటిడి విషయంలో జరిగింది. చంద్రబాబు కూడా క్విడ్ప్రోకోను ఆశ్రయించారు. విపక్షంలో ఉన్న సమయంలో వార్తల పరంగా తనకు అండగా ఉన్న ఓ ఛానల్ ప్రతినిధిని ఏకంగా టిటిడి ఛైర్మన్ను చేసేసారు. అనూహ్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు కనిపించినా..దీనివెనక క్విడ్ప్రోకో దాగి వుందని మెల్లగా జనాలకు ఇప్పుడిప్పుడే అర్థం అవుతోంది. కొండంత రాగం తీసి..ఇప్పుడు చంద్రబాబు తన సహజ రాజకీయన్యాయం పాటించారు. ఒకటి సొంత కులానికి చెందిన కమ్మవారిని నియమించుకున్నారు. జగన్ హయాంలో సొంతకులానికి చెందిన క్రిష్టియన్ను నియమించారు. జగన్ నిర్ణయానికి,చంద్రబాబు నిర్ణయానికి పెద్దగా తేడాలేదని గుర్తించాలి. తిరుమలను ప్రక్షాళనచేస్తా... తిరుమలను పరమ పవిత్రంగా మారుస్తానని చంద్రబాబు నాయుడు అధికారం లోకి రాగాను ప్రకటించారు. కొత్త ఇవోగా శ్యామలరావును పంపించారు. జెఇవోగా వెంకయ్య చౌదరిని పంపారు. ఆ తరవాత జగన్ హయాంలో లడ్డూ కల్తీ జరిగిందని గగ్గోలు మొదలయ్యింది. దీంతో ప్రపంచ వ్యాప్తంగా ఆందోళన మొదలయ్యింది. ఆందోళనలు, ధర్నాలు,సనాతన ధర్మం ఇలా..పోరాటాలు సాగాయి. డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ కూడా సనాతన ధర్మాన్ని భుజానికి ఎత్తుకున్నాయి. అయితే ఇదంతా మంచికే అనుకునే సమయంలో కుండెడు తేనులో నీటిబొట్టు



వదిలినట్లుగా తిరుమల పవిత్ర వ్యవహారం సాగింది. టిటిడి బోర్డులో ఆధ్యాత్మికతకు చోటిస్తారని అంతా భావించారు. తిరుమల వ్యవహారాలను చక్కిదిద్దుతానన్న చంద్రబాబు ప్రకటనను నమ్మారు. కానీ చంద్రబాబు తన చాణక్యాన్ని ప్రదర్శించి, తన రాజకీయపోరాటానికి మద్దతుగా నిలిచిన ఓ టీవీ ఛానల్ యజమాని బిఆర్ నాయుడును టిటిడి ఛైర్మన్ పదవికి ఎంపికచేశారు. నిజానికి ఇంత ఉదాత్తమైన పదవిని ఆధ్యాత్మిక ప్రయాణం సాగిస్తున్న ఎందరో మహానుభావుల్లో ఒకరిని ఎంపికచేస్తారి అంతా అనుకున్నారు. ఎందుకంటే చంద్రబాబు అలాంటి వాగ్దానాలు చేశారు. అలాంటి వారిని ఎవరినైనా ఎంపిక చేస్తారని భావించారు. రాజకీయంగా నిస్వార్థంగా ఉన్నవారిని ఎంపిక చేసి, తిరుమల శ్రీవారిని భక్తులకు చేరువ చేస్తారని నమ్మారు. నేను మారానని చెప్పిన చంద్రబాబు మారలేదని రుజువు చేసుకున్నారు. మొత్తంగా టీటీడీ పాలకమండలి నియామకంలో గందరగోళం నెలకొంది. టీటీడీ ఛైర్మన్గా బీఆర్ నాయుడు, కొందరు సభ్యులపై విమర్శలు వచ్చినా ...నిర్ణయం మారలేదు. మిడ్ నైట్ మసాలా షో నడిపిన వాళ్లకి టీటీడీ బాధ్యతలా..? అంటూ సోషల్ మీడియాలో దుమారం రేగుతోంది. కొందరు ఇతర రాష్ట్రాల సభ్యులపై కూడా ఆరోపణలు ఉన్నాయి. అదేవిధంగా ఆధ్యాత్మికత కోసం పాటుపడుతున్న ఏ ఒక్కరూ ప్రస్తుత పాలకమండలిలో చోటు దక్కించుకోలేదు. నిజంగానే తిరుమల పవిత్రతను కాపాడాలన్నా, పటిష్టంగా మార్చాలన్నా అనేకమంది అకింత భావంతో పనిచేస్తున్నవారు ఉన్నారు. మాజీ డిజిపి అరవిందరావు ఉన్నారు. ఆయన ఎపికి చెందిన వారే. గతంలో సిఎస్గా, టిటిడి ఇవోగా పనిచేసిన ఎల్వీ సుబ్రమణ్యం ఉన్నారు. ఐవైఆర్ కృష్ణారావు లాంటి వారు ఉన్నారు. వీరంతా ఇవోలుగా బాగా పనిచేసిన అనుభవం కలిగిన వారు. వీరు కాకుండా రాజకీయంగా నిస్వార్థంతో ఉన్నవారు కూడా ఉన్నారు. కానీ వీరెవ్వరూ ముఖ్యమంత్రి చంద్రబాబు కళ్లకు ఆనలేదు. కారణం ఏమంటే ఇలాంటి వారితో ..తనకు పెద్దగా రాజకీయంగా ఒరిగేదేమీ ఉండదు కనుక. ఇకపోతే ఆధ్యాత్మిక రంగంలో ఉన్న వారికి కూడా పాలకమండలిలో చోటు దక్కలేదు. టీటీడీ పాలక మండలిలో బ్రాహ్మణులకు మొండి చెయ్యి ఇచ్చారు. ఏపీ నుంచి ఒక్క బ్రాహ్మణ వ్యక్తికి కూడా టీటీడీలో చోటు దక్కలేదు. సీఎం చంద్రబాబు ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన హామీని గాలికి వదిలేశారు. టీడీపీ మేనిఫెస్టోలో టీటీడీ పాలకమండలిలో ఒక బ్రాహ్మణ వ్యక్తికి సభ్యులుగా అవకాశం ఇస్తామని హామీ ఇచ్చి దానిని తుంగలో తొక్కారు. బీఆర్ నాయుడుకు టీటీడీ ఛైర్మన్ పదవి ఇస్తారని ఎవరు కూడా ఊహంచి ఉండరు. అందుకే ఇప్పుడు టీటీడీ ఛైర్మన్గా బీఆర్ నాయుడు నియామకం చర్చనీయాంశంగా మారింది. బిఆర్ నాయుడుతో ఎన్నికల కంటే చాలా ముందే టీడీపీ ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలుస్తోంది. దానిలో భాగంగానే టిడిపికి ఆయన సారథ్యంలోని ఛానల్ బహుళ ప్రచారం నిర్వహించింది. ఇదంతా ఒక ఎత్తయితే రాష్ట్ర విభజన జరిగిన తరవాత తెలంగాణ ఎమ్మెల్యలేను అవమానాలకు గురిచేస్తున్నారు. వారి సిఫార్సులను పరిగణనలోకి తీసుకోవడం లేదు. మనమంతా ఒక్కటే.. అన్నదమ్ముల్లా కలసి ఉందామని చెబుతున్న వారు తెలంగాణ పట్ల నిర్లక్ష్యంగా ఉంటున్నారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో(టీటీడీ) తెలంగాణ ఎమ్మెల్యేల సిఫారసు లేఖలు రద్దు చెయ్యడం చాలా బాధాకరమని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి,ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఇప్పటికే పేర్కొన్నారు. టీటీడీలో తెలంగాణ భక్తులకు దర్శనాలు ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు.

# దీపం జ్ఞానానికి ప్రతీక

### శివకేశవులకు ప్రీతిపాత్రం కార్తీకం.. కార్తీక దీపాలకు అందుకే ప్రత్యేకత

శివకేశవులకు అత్యంత ప్రీతిపాత్రమైన మాసం కార్తీకం. ఈ నెలలో చంద్రుని వెన్నెలకాంతులు పౌర్ణమి రోజున నిండుగా భూమిపైకి ప్రసరిస్తాయి. స్వచ్ఛమైన పాలనురుగు లాంటి వెన్నెలను మనం పౌర్ణమి రోజున వీక్షించగలం. శ్రీశైలంలో భక్తుల రద్దీ పెరిగింది. ఇక్కడ దీపాలంకరణ చేపట్టారు. క్షీరసాగర మథన సమయంలో వెలువడిన హాలహలాన్ని పరమేశ్వరుడు సేవించి తన గొంతులో వుంచుకున్నాడు. అయితే ఆ విష ప్రభావానికి శివుడు అస్వస్థతకు గురయ్యాడు. అగ్ని స్వభావం గలిగిన ఆ విషం నుంచి మహేశ్వరుడిని కాపాడమని అమ్మవారు అగ్నిదేవున్ని ప్రార్థించింది. అనేక సపర్యల అనంతరం శివుడు కోలుకున్నాడు. అగ్నిస్వభావం వున్న కృతికానక్షత్రానికి పార్వతీదేవి కృతజ్ఞతగా కార్తీక పౌర్ణమి నాడు జ్వాలాతోరణం ఏర్పాటుచేసింది. అందుకనే ఈ పౌర్ణమిని అత్యంత విశిష్టమైనదిగా పేర్కొంటారు. ఈ రోజున మహిళలు పగలంతా ఉపవాస దీక్షలో వుండి రాత్రి దీపారాధన చేయాలి. ఇంటి ముందు వాకిట్లలో, పుణ్యతీర్థాల్లో, దేవాలయప్రాంగణాల్లో , నదీతీరాల్లో, పుష్కరిణుల్లో దీపాలను వెలిగిస్తారు.ఇదో అద్భుతఘట్టం. కార్తీక మాసం ఆధ్యాత్మికపరంగా విశిష్టమైన నెల. ఈ మాసంలో అత్యంత పవిత్రమైనది కార్తీకపౌర్ణమి కావడంతో భగవంతుని కృపకు ఎంతో ఉపకరిస్తుంది. ఈ రోజున తమ శక్తికొలది దానాలు చేస్తే ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది. మార్కండేయ పురాణగ్రంథం దానం చేస్తే మంచిదని ధర్మగ్రంథాలు పేర్కొంటున్నాయి. సంవత్సరంలో ప్రతి మాసానికీ ఒక్కొక్క విశిష్టత ఉంటుంది. అన్ని మాసాల్లోనూ కార్తికమాసానిది ఓ విశిష్టశైలి. ఇది హరిహరులకు ప్రీతికరమైన మాసమంటారు. హరి స్థితికారకుడైతే, హరుడు శుభంకరుడు. వీరిద్దరి ఆరాధన అంటే- మనం చరించే 'స్థితిగతి' సవ్యంగానూ, ఆచరించే ప్రతీ కర్మ శుభాలనిచ్చేదిగానూ ఉండాలన్న ఆశయసిద్ధికై అంతర్ముఖయానం గావించుకోవాలన్న దానికి ప్రతీక ఈ మాసమని చెబుతారు. కార్తికస్నానం, దీపం, వ్రతం, పౌర్ణమి, సమారాధన, ఉపవాసాలు, జాగరణలు భక్తితత్వాన్ని పెంచేవిధంగా ఉంటాయి. కార్తీక సోమవారాలు మరింత ప్రత్యేకం. మాసంలో



ప్రాతఃకాలపు స్నానాలకు ఎంతో ప్రాముఖ్యమిస్తారు. ప్రాతఃకాలంలో చేసే స్నానం రుషీస్నానం, ఉత్తమమైంది. ఈ మాసం ప్రవేశించేనాటికి వర్షరుతువు సమాప్తమవుతుంది. వర్షజలధారలు సమస్తమూలికల సారాన్ని, భూపొరల్లోని ధాతువుల సారాన్ని కలగలుపుకొని నదుల్లోకి అంతర్వాహినిగా వచ్చిచేరతాయి. షధజలంలా జలప్రవాహాలు పరిఢవిల్లుతాయి. ప్రవాహవేగానికి ఎదురుగా నిలబడి స్నానమాచరిస్తే- జలప్రవాహాల్లో ఔషధీయగుణాలు, విద్యుత్ తరంగాలు దేహానికి ఆరోగ్యాన్ని ప్రసాదిస్తాయి. స్నానానంతరం రావిచెట్టు, తులసి, ఉసిరిక చెట్ల వద్ద దీపారాధన, దైవారాధన చేయాలని శాస్త్రాలు చెబుతున్నాయి. ఈ వృక్షసంపద ఆరోగ్య భాగ్యాన్ని కలుగజేస్తుంది. యజ్ఞ ద్రవ్యంగానూ ఉపయోగపడుతుంది. జ్ఞానానికి చిహ్నం దీపం. సర్వసంపదలు జ్ఞానంవల్ల లభిస్తాయి. ఈ మాసంలో దీపదానం ప్రాశస్త్యం చాలా ఉంటుంది. ఈ మాసం ఆసాంతం దీపారాధన చేసి చివరిరోజున వెలుగుతున్న వెండి ప్రమిదను దానంచేస్తే- అనంతపుణ్యఫలం, సకల ఐశ్వర్యాలు కలుగుతాయంటారు. జ్ఞానం సకల సంపదలకు నెలవు కాబట్టి, ఆ జ్ఞానాన్ని పదుగురికీ పంచి ప్రకాశవంతమైన జీవనవిధానాన్ని సమాజంలో నెలకొల్పాలన్న సందేశం ఇందులో ఉంది. మానవాతావరం దృష్ట్యా ఏక భుక్తమే ఆరోగ్యానికి శ్రీరామరక్ష. ఈ కాలంలో జఠరాగ్ని మందంగా ఉంటుంది. దాన్ని చురుగ్గా ఉంచేందుకు ఏకభుక్తమే ఔషధం. అన్నార్తుల క్షోభ ఎటువంటిదో తెలుసుకోవాలన్నది ఉపవాసాల పరమార్థం. ఉపవాసం అంటే ఆహారంలేకుండా దినం గడపడమని కాదు- భగవస్సాన్నిధ్యంలో ఆ రోజును గడపడం. కార్తిక సోమవారాలది పెద్ద సందడి. సోమవారం శివుడికి ప్రీతికరమైన రోజు. మారేడు దళాలతో పూజిస్తే శివసాయుజ్యం లభిస్తుందని పురాణప్రవచనం. శివుడు ప్రేమ మయుడు. విశ్వప్రేమతత్వం అలవరచుకోవడమే శివసాయుజ్యం- అదే జీవన పరమార్థం.కార్తిక పౌర్ణమిరోజున శ్రీమహావిష్ణువును షోడశోపచారాలతో పూజిస్తే యశస్సును, సామ్రాజ్యవైభవాలను పొందుతారని 'పురంజయుని' చరిత్ర తెలియజెబుతోంది. ఇది చాతుర్మాస్యం. కార్తిక శుద్ధ ఏకాదశితో చాతుర్మాస్య వ్రతం పరిసమాప్తమవుతుంది. మానవ జీవితకాలంలో సగం ఆయుష్షు నిద్రకే సరిపోతుంది. మేల్కొని ఉండే జాగ్రదావస్థ, జీవిత స్థితిగతులను సువ్యవస్థీకృతమైన విధానంలో నడుపుకోవాలి.



### నాగుల చవితి సందర్భంగా

# పెదశేష వాహన సేవ

### మాడవీధుల్లో ఊరేగనున్న శ్రీవారు

నాగుల చవితి పర్వదినం సందర్భంగా తిరుమలలో నవంబరు 5వ తేదీ మంగలవారం పెద్దశేష వాహనంపై శ్రీవారు ఊరేగనున్నారు. రాత్రి 7 నుండి 9 గంటలవరకు శ్రీ మలయప్పస్వామివారు ఉభయ దేవేరులతో కలిసి దర్శనమివ్వనున్నారు. సర్పరాజైన ఆదిశేషువు జగన్నాథునికి నివాస భూమిగా, తల్పంగా, సింహాసనంగా స్వామివారికి విశేష సేవలందించినట్లు పురాణాలు చెబుతున్నాయి. శ్రీ వేంకటేశ్వరస్వామి సహస్రనామాలతో శేషసాయి, శేషస్తుత్యం, శేషాద్రి నిలయం అంటూ నిత్య పూజలు అందుకుంటున్నారు. అటు రామావతారంలో లక్ష్మణుడిగా, కృష్ణావతారంలో బలరామునిగా స్వామివారికి అత్యంత సన్నిహితునిగా వ్యవహరించే ఆదిశేషువు శ్రీ వైకుంఠంలోని నిత్యసూరులలో ఆద్యుడు. ఈ విధంగా స్వామివారు, దాసభక్తికి మారురూపంగా నిలిచే తన ప్రియ భక్తుడైన శ్రీ ఆదిశేషుడిపై ఉభయదేవేరులతో కూడి తిరువీధులలో విహరిస్తూ భక్తులకు అభయమివ్వడమే కాకుండా శరణాగతి ప్రపత్తిని కూడా సాక్షాత్కరింపచేస్తాడు. అందుకే బ్రహ్మోత్సవ వాహన సేవలలో కూడా తొలి ప్రాధాన్యత ఆదిశేషునికే ఆ భగవంతుడు ప్రసాదించాడు.

Printed, Published and Owned by CHERUKU UPENDER, Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Tirumala Nagar Colony, Police Lane, Amberpet, Hyderabad - 500 013 Telangana.
Editor: CHERUKU UPENDAR, Publication at HAMSA PUBLICATIONS, H.No: 7-83/2, Hanuman Nagar Colony, Kuntloor, Abdullapurmet Mandal, Hayath Nagar, Pin:501505,
Rangareddy District/Hyderabad City, Telangana. E-mail:upendrabbk@gmail.com RNI: TELTEL12215